# జనపదం
J A N A P A D H A M

హైదరాబాద్ | శుక్రవారం 25 అక్టోబర్ 2024 | సంచిక: 1 సంపుటి: 137

తెలుగు దినపత్రిక


## అగ్రతాంబూలం ఆంధ్రాకే..




- అమరావతి రైల్వే లైన్‌కి కేంద్ర కేబినెట్ ఆమోదం
- ఎర్రుపాలెం నుంచి నంబూరు వరకు కొత్త లైన్
- కృష్ణానదిపై 3 కిలోమీటర్ల బ్రిడ్జి నిర్మాణం
- ఖమ్మం, విజయవాడ, గుంటూరు జిల్లాల మీదుగా కొత్త ట్రాక్..: రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్
- బిహార్ కు పెద్దపీటే..

..........వివరాలు 4లో


## బోనస్ @ రూ.93,750

- సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్
- దీపావళి పండుగ బోనస్ ప్రకటన
- రూ.358 కోట్ల నిధుల కేటాయింపు
- నేడు అకౌంట్లో జమ కానున్న డబ్బులు
- ప్రకటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2

## వేగంగా విద్యుత్ విచారణ



- డాక్యుమెంట్స్ పరిశీలన పూర్తి
- తదుపరి విచారణ పై దృష్టి
- అధికారులతో భేటీ అయిన పవర్ కమిషన్ చైర్మన్ జస్టిస్ మధన్ భీం రావ్ లోకూర్

2



## ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ ఫోకస్

- మూడు రోజుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన
- అభ్యర్థుల ఎంపికకు కమిటీ ఏర్పాటు
- స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం
- బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ సునీల్ బన్సల్

2



# అంతా శుభమే..
# త్వరలోనే అన్నీ పరిష్కారం..

## డీఏలపై నేడు క్లారిటీ..

- ఉద్యోగుల సమస్యలపై కేబినెట్ సబ్ కమిటీ
- చైర్మన్ గా భట్టి, సభ్యులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం
- దీపావళి తర్వాత శాఖల వారీగా భేటీలు
- జీవో 317పై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం
- ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులతో సీఎం, డిప్యూటీ సీఎం భేటీ

**జనపదం, హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో ముందడుగు పడింది. ఎన్నికల హామీలో కీలమైన ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు సర్కార్ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నది. ఈ మేరకు అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యల అధ్యయనం, పరిష్కార మార్గాల అన్వేషణ కోసం ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను చైర్మన్ గా, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉంటారని తెలిపింది. ఈ మేరకు గురువారం బంజారాహిల్స్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో టీజీవో ఉద్యోగుల జేఏసీ ప్రతి నిధులతో భేటీ అయిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క .....(తరువాయి 4లో)

# అంతా ఆయనే..

2

## కేసీఆర్ చెప్పినట్టే చేసినం..

- సీఎం సమీక్షకు పిలిచే వరకూ మాకేం తెల్వదు
- లోకేషన్ ఆధారంగా డీపీఆర్ లో మార్పులు
- కమిషన్ ఎదుట ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు
- 128 ప్రశ్నలు అడిగిన 'కాళేశ్వరం కమిషన్'
- నిరాధారమైన వ్యాఖ్యలు చేయొద్దని సూచన
- నేడు మళ్లీ రావాలని ఆదేశం




- రాహుల్ వేరు.. రేవంత్ వేరు..
- వేర్వేరు కాంగ్రెస్‌లు..
- ముఠా నాయకుడు పోచారం..
- పది మంది చేరికలు సరికాదు..
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



# కాంగ్రెస్‌లో కయ్యం..
# కానరాని వియ్యం..

**పార్టీలో పరస్పర వ్యతిరేఖ ధ్రువాలు. పైకి అహా.. ఓహో.. అంటూ జబ్బలు చరుస్తున్న తీరేగానీ, లోపల మాత్రం ఎడ్డం అంటే తెడ్డం అన్న ధోరణే. ఆ మాటకొస్తే ఒకే పార్టీలో రెండు సిద్ధాంతాల మాదిరి పరిణామాలు సుస్పష్టంగా కనిపిస్తున్న ఆనవాళ్లు. హస్తినాలో ఒకరకమైన పాలసీతోసాగుతుండగా, హైదరాబాద్ లో మరో రకమైన ధోరణితో నడక సాగిస్తున్నది. నాయకులు పైకి అధిష్టానమే అల్టిమేట్ అన్నట్టుగా కలరింగ్ ఇచ్చినా., తరచిచూస్తే ఎవరికి వారే ఎవరి దారి వారిదే., ఎవడి ప్రత్యేక ధోరణి వారిదే అన్నట్టుగా మసులుకుంటున్నారు. మనస్ఫూర్తిగా మాట్లాడుకుంటున్నారంటే నిజంగా అనుమానించాల్సిన దుస్థితిని కల్పించి మరీ పాలనను కలిసి కొనసాగిస్తున్నట్టు అనిపిస్తున్నది.**

**జనపదం, బ్యూరో:**

వియ్యం కానరాని కయ్యాల కాంగ్రెస్ ఇది. సీనియర్, జూనియర్ స్పష్టమైన విభజన రేఖ మధ్య అభిప్రాయ భేదాల విభజనా అతిస్పష్టంగా కనిపిస్తున్నది. ఇప్పటికే నామినేటెడ్ పదవుల కేటాయింపులో తీవ్ర అన్యాయంజరిగిందని, మొక్కుబడిగా అప్పగించిన పదవులతో నాలుక కూడా గీసుకోలేని పరిస్థితి అని పలువురు సీనియర్లు మొహం చాటేశారు. ముఖ్యమంత్రి తీరును తప్పుబడుతూ పాలనపై శ్రద్ధ వహించక తప్పించుకుని తిరుగుతున్నారు. అదే సమయంలో గ్రూపు రాజకీయాలు, నిన్నగాక మొన్నొచ్చిన వారికి అందలాలు, ఎప్పటి నుంచో పాతుకుపోయి ఉన్న వారికి అంటీముట్టని తీరు పదవుల కట్టబెట్టడంతో అగాధాలు పెరుగుతూనే ఉన్నాయి. చూపుకు సుంగారంగా కనిపిస్తున్నా, తరచి గమనిస్తే అంతా డొల్లా అని తెలుస్తున్నది. రేవంత్ తీరుతో విసిగిపోతున్న వారు కొందరు అనుచుకుని నెట్టుకొస్తుండగా, మరికొందరు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. తాజాగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పార్టీలోని అంతర్గత వ్యవహారాలను మరోమారు తీవ్ర చర్చనీయాంశంగా నిలిపేలా చేశాయి.

**రాహుల్ వేరు.. రేవంత్ వేరు..**

రాహుల్ అనుసరిస్తున్న తీరు వేరుగా కనిపిస్తుండగా, రేవంత్ ప్రవర్తిస్తున్న తీరు మరోటిగా అనిపిస్తున్నది ఒక్కమాటలో చెప్పాలంటే మొన్నటి వరకు భారత దేశమంతా ఓ రాజ్యాంగం అనుసరిస్తుంటే., కశ్మీర్ ప్రత్యేక రాజ్యాంగాన్ని వల్లెవేసినట్టుగా ఉంది కాంగ్రెస్ పార్టీ వ్యవహారం. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని ఆయన తిరుగుతుంటే, అదే రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నాడని రేవంత్ మరకలు అంటించుకుంటున్నాడు. ఎవరిపైనో కోపంతో తనను తాను తగ్గించుకునే పనులకు శ్రీకారం చుట్టి పలుచనవుతున్న దాఖలాలు ప్రతిపనిలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకే పార్టీరెండు విభిన్న పర్వాల్లో కొట్టుమిట్టాడుతున్న విచిత్ర పరిస్థితి.

......(తరువాయి 2లో)

### ఇది సరికాదు..

- వాళ్లు చేసిందే మనం చేస్తే వాళ్లకు మనకు తేడా ఏముంటది..
- హైకమాండ్‌కు జీవన్ రెడ్డి లేఖ
- ఎమ్మెల్యేల వలసలపై అసంతృప్తి..

# మా ఇష్టం.. ఎవరేడపోతే మాకేంటి..

- మమ్మల్ని అడిగేదెవరు..
- మంత్రుల ఇష్టారీతి టూర్లు..
- ప్రజాపాలన గాలికి..
- కష్టాల్లో జనం., జల్సాల్లో నేతలు..
- చుట్టుముట్టిన సమస్యలు..
- రాష్ట్రంలో డక్కిరిబిక్కిరి పరిస్థితి..

4



**'బతికితే ఎంతా..? చస్తే ఏంది..? ఓటేశారు, గట్టుకెక్కాం. మా రాజ్యం ఇది.., మా ఇష్టం మాదే. ఎవరడుగుతరో అడగండి.., ఏం చేసుకుంటరో చేసుకోండి. ఎవ్వరు ఎక్కడన్నా పోనియ్యండి.., మా ఎంజాయ్ మాదే. తింటం.., తాగుతం.., తిరుగుతం., పంటం.., లేస్తం. అంతా మా ఇష్టం. చూసి ఊరుకోవాల్సిందే తప్ప చేసేదేమీ లేదు. ఇంకా నాలుగేండ్ల తర్వాత ముచ్చట. అప్పటి వరకు ఏమంటే ఏమీ చేయలేరు..' అన్నట్టుగా వ్యవహరిస్తున్న రేవంత్ అండ్ కేబినెట్ మిత్రబృందం. ఓ వైపు ప్రజలంతా ఏదో ఓ సమస్యలో కొట్టుమిట్టాడుతూ నిద్రలేని రాత్రులు గడుపుతుంటే, కనీసం మనస్ఫూర్తిగా కడుపుకు నాలుగు బుక్కలు తిందామని కూర్చుంటే కూడా సహించని పరిస్థితి కల్పించి వాళ్లు మాత్రం విదేశాల్లో కులుకుతున్నారు. ప్రజప్రయోజనాలకే వెళ్లామని గొప్పలు చెప్పడమేగానీ వాస్తవానికి ఎవరి ఎంజాయ్ మెంట్ వారిదే.**



# జుమ్లా పీఎం.. హౌలా సీఎం..

### ఎవనీ అయ్యకు భయపడేది లేదు..

- కాంగ్రెస్ ప్రజలు ఉరికిచ్చే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి..
- రైతు ధర్నాలో కేటీఆర్..
- బీజేపీ, కాంగ్రెస్ దోస్తానీపై సెటైర్లు..

2

# బిడ్డా... రెడ్ బుక్ ఓపెన్ చేస్తా..



- బీఆర్ఎస్ లో అధికార దుర్వినియోగంపై త్వరలోనే తెరుస్తా..
- దుబాయ్, సింగపూర్ కేంద్రంగా బీఆర్ఎస్ సోషల్‌మీడియా
- కావాలనే ప్రభుత్వంపై బురద
- హైడ్రాతో ఆక్రమణదారుల్లో భయం..
- కాంగ్రెస్ హయాంలోనూ మూసీ ఆక్రమణలు..
- జీవన్‌రెడ్డి కోపం త్వరలోనే చల్లారుతుంది
- హత్య రాజకీయాలకు తావే లేదు..
- విలేకరులతో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చిట్‌చాట్

**జనపదం, హైదరాబాద్ సిటీ:**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడిన మాటలపై తాను కూడా వేచి చూస్తున్నానని, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై విచారణ జరగాలని తాను కోరుకుంటున్నాని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. త్వరలోనే రెడ్ బుక్‌ను ఓపెన్ చేస్తామని, బిఆర్ఎస్ హయాంలో అధికార దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ నేత కేటిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం మీద విషం చిమ్మేందుకు సోషల్ మీడియాపై భారీగా ఖర్చు చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ ......(తరువాయి 4లో)



# మూసీ పక్కవన్నీ ప్రభుత్వ భూములు కావు

- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్
- అత్తాపూర్ పరిసరాల్లో పర్యటన..
- డబ్బుల మూటల కోసమే సీఎం ఎత్తుగడని వ్యాఖ్య

4


# కేసీఆర్ చెప్పినట్టే చేసినం..

- సీఎం సమీక్షకు పిలిచే వరకూ మాకేం తెల్వదు
- లొకేషన్ ఆధారంగా డీపీఆర్ లో మార్పులు
- కమిషన్ ఎదుట ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు
- 128 ప్రశ్నలు అడిగిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్
- నిరాధారమైన వ్యాఖ్యలు చేయొద్దని సూచన
- నేడు మళ్లీ రావాలని ఆదేశం

**స్పాట్ వాయిస్, సిటీబ్యూరో:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని, ప్రభుత్వాధినేత ఆదేశాల మేరకే మేడిగడ్డ ఆనకట్టలో నీరు నిల్వ చేసినట్లు విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై విచారణ చేస్తున్న కమిషన్ గురువారం మరోసారి ఆయనను ప్రశ్నించింది. గత విచారణకు కొనసాగింపునకు నల్లా వెంకటేశ్వర్లును జస్టిస్ పీసీ ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. రెండు విడతలుగా చేసిన విచారణలో 128 ప్రశ్నలు అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ తయారీ నిర్ణయం ఎప్పుడు, ఎవరు తీసుకున్నారని కమిషన్ ప్రశ్నించింది. 2016 జనవరిలో అప్పటి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారుల సమీక్షలో నిర్ణయం జరిగిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఆలోచన అప్పటి ముఖ్యమంత్రిదేనని, సమీక్షకు పిలిచే వరకు తమకు ఎలాంటి సమాచారం లేదని అన్నారు. డీపీఆర్ కేంద్ర జలసంఘం ఆమోదం పొందిన తర్వాత మార్పులు జరిగాయా అని జస్టిస్ ప్రశ్నించారు. నిర్మాణ ప్రాంత పరిస్థితి ఆధారంగా కేంద్ర జలసంఘం ఆమోదం పొందిన తర్వాత డీపీఆర్ లో మార్పులు జరిగాయని తెలిపారు. ఉన్నతస్థాయి కమిటీ ఆదేశాల మేరకు మార్పులు జరిగాయని వివరించారు. మూడు ఆనకట్టల నిర్మాణ స్థలాన్ని వ్యాప్కోస్ సంస్థ సూచించిందని తెలిపారు.

### అంత ఖర్చు చేస్తారా?

ప్రభుత్వ, అధికారుల ప్రమేయం లేకుండా వ్యాప్కోస్ ఎలా సూచిస్తుందని కమిషన్ ప్రశ్నించింది. పలు ప్రశ్నలకు సమాధానంగా అప్పటి ప్రభుత్వాధినేత నిర్ణయాల మేరకే ముందుకెళ్లినట్లు వెంకటేశ్వర్లు కమిషన్‌కు తెలిపారు. ప్రాణహిత – చేవేళ్ల పనుల కోసం ఖర్చు చేసిన



రూ. 16 వేల కోట్లు వృథా చేయడం ఏ మేరకు సబబని ప్రశ్నించిన కమిషన్, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం కాదా ప్రశ్నించింది. అప్పటి ప్రభుత్వం విధాన పర నిర్ణయం తీసుకొందని వెంకటేశ్వర్లు తెలిపారు. కేవలం 2 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టు కోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తారా? అని కమిషన్ ప్రశ్నించింది. తమ్మిడిహట్టి నుంచి తక్కువ విద్యుత్, రెండు లిఫ్టులతోనే నీరు వచ్చేది కదా అన్న కమిషన్, మూడు లిఫ్టులు, భారీ మొత్తంలో విద్యుత్ ఉపయోగించాల్సిన అవసరం ఏముందని అడిగింది. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదని, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకొందని వెంకటేశ్వర్లు వివరించారు. రెండు లక్షల అదనపు ఆయకట్టుతో పాటు 18 లక్షల ఎకరాలకు పైగా స్థిరీకరణ కూడా ఉందని తెలిపారు. విశ్రాంత ఇంజినీర్ల సూచనలను ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని, ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టారా అని జస్టిస్ పీసీఘోష్ ప్రశ్నించారు. ఆ అంశం తనకు తెలియదని వెంకటేశ్వర్లు చెప్పారు.

### ఆరేళ్లు ఎందుకు పట్టింది..

డీపీఆర్ సమర్పించేందుకు ఆరేళ్ల సమయం ఎందుకు పట్టిందని, కేంద్ర జలసంఘం అనుమతులు లేకుండానే అదనపు టీఎంసీ పనులు ఎందుకు చేపట్టారని కమిషన్ అడిగింది. పైనుంచి ఉన్న ఆదేశాల మేరకు అదనపు టీఎంసీ పనులు చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఎవరి ఆదేశాల మేరకు మేడిగడ్డలో నీరు నిల్వ చేశారన్న కమిషన్ ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వాధినేత ఆదేశాల మేరకు నీరు నిల్వ చేసినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ప్రత్యేకమైనవని, పంప్ హౌస్‌ల నుంచి నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నిర్మించిన ఆనకట్టలు అని పేర్కొన్నారు. ఓ దశలో నల్లా వెంకటేశ్వర్లుపై ఆగ్రహం వ్యక్తం చేసిన జస్టిస్ పీసీ ఘోష్, కమిషన్ ఎదుట హాజరైన విషయాన్ని గుర్తు పెట్టుకొని నిజాలు, డాక్యుమెంట్ల ఆధారంగా మాత్రమే చెప్పాలని స్పష్టం చేశారు. కమిషన్ ముందు నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే చర్యలు ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు. శుక్రవారం మళ్లీ విచారణకు హాజరు కావాలని నల్లా వెంకటేశ్వర్లును కమిషన్ ఆదేశించింది.

## వేగంగా విద్యుత్ విచారణ



- డాక్యుమెంట్స్ పరిశీలన పూర్తి
- తదుపరి విచారణ పై దృష్టి
- అధికారులతో భేటీ అయిన పవర్ కమిషన్ చైర్మన్ జస్టిస్ మధన్ భీం రావ్ లోకూర్

**జనపదం, బ్యూరో:** పవర్ కమిషన్ చైర్మన్ జస్టిస్ మధన్ భీం రావ్ లోకూర్ గురువారం కమిషన్ కార్యాలయానికి చేరుకున్నారు. విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాలు, కొనుగోలుకు సంబంధించి గత చైర్మన్ జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి హయాంలో జరిగిన విచారణ డాక్యుమెంట్స్ పరిశీలన పూర్తి కావడంతో తదుపరి విచారణ ప్రక్రియపై ఆయన దృష్టి పెట్టారు. కమిషన్ స్టాప్ తో జస్టిస్ భీం రావ్ లోకూర్ సమావేశం అయ్యారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ల నిర్మాణాలలో అవతవకలపై విచారణ చేపట్టిన పవర్ కమిషన్ తొలి చైర్మన్ జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి అధికారులను, మాజీ విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్ రెడ్డిని విచారించడంతో పాటు మాజీ సీఎం కేసీఆర్ నుంచి వివరణ ఇవ్వాలని కోరారు. అయితే విచారణ అంశాలను మీడియాతో పంచుకోవడాన్ని తప్పు బట్టిన కేసీఆర్ సుప్రీం కోర్టులో పవర్ కమిషన్ నిబద్ధతను సవాల్ చేశారు. సుప్రీమ్ కోర్టు ఆదేశాల క్రమంలో పవర్ కమిషన్ చైర్మన్ గా జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి రాజీనామా చేయడంతో ప్రభుత్వం ఆయన స్థానంలో జస్టిస్ మధన్ భీం రావ్ లోకూర్ ను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు చేపట్టిన జస్టిస్ మధన్ భీం రావ్ లోకూర్ ముందుగా జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి చేసిన విచారణ అంశాలను, నివేదికను పరిశీలించారు. వాటి పరిశీలన పూర్తి కావడంతో తదుపరి విచారణ ప్రక్రియ నిమిత్తం పవర్ కమిషన్ కార్యాలయంలో అధికారులతో కీలక భేటీ నిర్వహించారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ ఫోకస్

- మూడు రోజుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన
- అభ్యర్థుల ఎంపికకు కమిటీ ఏర్పాటు
- స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం
- బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ సునీల్ బన్సల్

**జనపదం, సిటీబ్యూరో:** ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ ఫోకస్ చేసింది. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో వచ్చిన బలంతో తెలంగాణలో మరింత పట్టుసాధిం చా లని ఉవ్విళ్లూరుతోంది. ఈ మేరకు గు రువారం బీజేపీ కార్యాలయంలో వివిధ మో ర్చాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జాతీయ నేతలతో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి సునీల్ బన్సల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ సమావేశమయ్యారు. ఇందులో భాగంగా పార్టీ సభ్యత్వం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై చేపట్టాల్సిన ఆందోళనపై చ ర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నిక లు, స్థానిక సంస్థల ఎన్నికలు, ఆందోళన కార్యక్రమాలపై కమిటీలు ఏర్పాటు చేశారు. రెండు మూడు రోజుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ను ప్రకటిస్తామని సునీల్ బన్సల్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీలో ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, ఎన్. రామచందర్ రావు, ప్రదీప్ కుమార్, కాసం వెంకటేశ్వర్లు ఉన్నారు. ఆందోళన కార్యక్రమాల కమిటీలో అసెంబ్లీలో బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, ఎంపీ జి. నగేశ్, ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త, వెంకటేష్, సైది రెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, భరత్, ప్రేమేందర్ రెడ్డి ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కమిటీలో ఎంపీ ఈటల రాజేందర్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎ మ్మెల్యేలు వెంకట రమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి, బూ ర నర్సయ్య గౌడ్, అరూరి రమేష్, వినోద్ రావు బంగారు శ్రుతికి చోటు కల్పించారు.

## బొట్టు పెట్టి పిల్వాల్నా..

- సొమన్లు ఇచ్చాక కోర్టుకు రారా..?
- ఆధారాలతో 5న రండి
- బీజేపీ నేత న్వీఎస్ఎస్ ప్రభాకర్ పై నాంపల్లి కోర్టు సీరియస్
- పరువునష్టం దావా వేసిన కాంగ్రెస్ నాయకురాలు దీపా దాస్ మున్షీ



**జనపదం, సిటీబ్యూరో:** బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పై నాంపల్లి కోర్టు సీరియస్ అయింది. బీజేపీ మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ సీనియర్ నాయకుడిపై తెలంగాణ ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి దీపా దాస్ మున్షీ దాఖలు చేసిన పరువు నష్టం దావాపై గురువారం నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. కేసు విచారణలో భాగంగా గురువారం దీపదాస్ మున్షీ కోర్టుకు హాజరయ్యారు. అయితే ఈ కేసులో ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ను కోర్టుకు వచ్చి ఆధారాలు చూపించాలని న్యాయస్థానం పలుమార్లు ఆదేశించినా ఆయన హాజరుకాలేదు. ఈసారి వాయిదాకు కూడా ఆయన రాకపోవడంతో న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిసారి బొట్టు పెట్టి పిలవాలా? సమన్లు ఇచ్చాక కూడా కోర్టుకు రారా? అంటూ న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా లోక్ సభ ఎన్నికల సందర్భంగా దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ నాయకుల నుంచి బెంజ్ కారు, డబ్బులు తీసుకుని ఎంపీ టికెట్లు వచ్చేలా చేశారని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ గతంలో ఆరోపణలు చేశారు. పార్టీలో తన పదవిని అడ్డుపెట్టుకుని దీపాదాస్ మున్షీ క్విడ్ ప్రోకో కు పాల్పడినట్లు ఆరోపించారు. అయితే ఆ ఆరోపణలను అప్పుడే ఖండించిన దీపా దాస్.. ఎటువంటి ఆధారాలు లేకుండా తనపై ఆరోపణలు చేశారని పేర్కొంటూ నాంపల్లి కోర్టులో రూ. 10 కోట్ల పరువు నష్టం దావా వేశారు. ఈ నేపథ్యంలో గతంలోనే కోర్టు దీపాదాస్ వాంగ్మూలాన్ని సైతం రికార్డు చేసింది. గురువారం వాయిదాకు కూడా ఆయన రాకపోవడంతో న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభాకర్ వచ్చే నెల 5న కచ్చితంగా న్యాయస్థానం ముంగిట హాజరుకావాలని జడ్జి ఆదేశించారు. అనంతరం కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. దీపదాస్ మున్షి ముడుపులు, కారు తీసుకున్నారని కావాలనే ఆమెపై వ్యాఖ్యలు చేశారని, అవి నిరాధారమన్నారు. ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను న్యాయమూర్తి ముందు సాక్ష్యంగా ఉంచామని తెలిపారు.

# బోనస్ @ రూ.93,750

- సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్
- దీపావళి పండుగ బోనస్ ప్రకటన
- రూ.358 కోట్ల నిధుల కేటాయింపు
- నేడు అకౌంట్లో జమ కానున్న డబ్బులు
- ప్రకటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**జనపదం, హైదరాబాద్:** దీపావళి బోనస్ పీఎల్ఆర్ఎస్ (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్‌ను సింగరేణి కార్మికులకు శుక్రవారం చెల్లించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇందుకోసం సింగరేణి సంస్థ రూ.358 కోట్లను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరాంను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై సమీక్ష సందర్భంగా భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. గతేడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం సమయానికి దీపావళి బోనస్ కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750లు అందుకోనున్నారు. సంస్థలో పని చేస్తున్న దాదాపు 40వేల మంది కార్మికులకు వర్తించనుంది. జేబీసీసీఐ విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను చెల్లించే పద్ధతి కొన్నేళ్లుగా అమలులో ఉంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలిచ్చారు.

### నెలలో రూ.3 లక్షల బోనస్

ఇటీవలే లాభాల వాటా కింద సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం అంటే రూ.796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిందని సింగరేణి సీఎండీ బలరాం నాయక్ పేర్కొన్నారు. ఒక్కో కార్మికుడికి సగటున రూ. లక్షా 90 వేలు అందాయని వివరించారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించామని గుర్తు చేశారు. పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి రూ.25 వేల చొప్పున మరో రూ.90 కోట్లను కంపెనీ చెల్లించింది. ప్రస్తుతం దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,450లు లభిస్తాయని వివరించారు. మొత్తం మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద మొత్తం రూ.1250 కోట్లను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు రూ.3 లక్షల వరకు అందుకున్నారు.

# ఇది సరికాదు..

- వాళ్లు చేసిందే మనం చేస్తే వాళ్లకు మనకు తేడా ఏముంటది..
- హైకమాండ్‌కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ
- ఎమ్మెల్యేల వలసలపై అసంతృప్తి..



**జనపదం, బ్యూరో:** రాష్ట్రంలో పార్టీ అనుసరిస్తున్న విధానాలు తనకు మింగుడుపడడం లేదని, ఆ మాటకొస్తే అసలు అవి జీర్ణించుకోలేపోతున్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. చట్టంలోని లొసుగులను వాడుకుని ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న తీరు దుర్మార్గమని, గతంలో బీఆర్ఎస్ పెద్దలు చేసిన తప్పిదమే మనమూ చేస్తున్నామని, దీంతో వారికి మనకు తేడా ఏముంటదని బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. ఈ పరిణామం ఎంతమాత్రం మంచిది కాదని ఎమ్మెల్సీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు తన ఆవేదనను వ్యక్తపరుస్తూ హైకమాండ్‌కు లేఖ రాశారు. తాను ఇలాంటి చర్యకు దిగుతున్నందుకు విచారిస్తున్నానని, ఎంతో మానసిక క్షోభతో లేఖ రాస్తున్నానన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యవహారం హాట్ టాఫిక్‌గా మారింది. కొంత కాలంగా పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ఆయన ప్రధాన అనుచరుడు గంగారెడ్డి హత్యతో తీవ్ర మనస్తాపంతో నిజాలన్నీ కక్కేశారు. రాష్ట్రం మొత్తం కాంగ్రెస్ పాలన సాగుతుంటే జగిత్యాలలో మాత్రం బీఆర్ఎస్ పాలన సాగుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఓ దండం అంటూ సంచలన కామెంట్స్ చేశారు. తాజాగా మరోసారి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ వ్యవహారశైలిపై సంచలన మాటలు మాట్లాడారు.

### ఇదేం పద్ధతి..

లొసుగులను వాడుకుని పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నామని, ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయాలని కుట్రలను పన్నుతున్నామని మండిపడుతూ తన ఆవేదనను పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ రూపంలో పంపిచారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎవరైనా సరే ఫిరాయింపులకు పాల్పడితే తక్షణమే వారిపై అనర్హత వేటు వేయాలని గతంలో పార్టీ అధినేత రాహుల్ గాంధీ అన్నారని గుర్తు చేస్తూనే తెలంగాణలో ప్రధాన పార్టీలు ఫిరాయింపులకు పాల్పడకుండా నైతిక విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. మీ కాంగ్రెస్ పార్టీకి ఓ దండం.. మమ్మల్ని బతకనివ్వండి అంటూ ఆయన చేసిన కామెంట్స్ తీవ్ర దుమారమే రేపాయి. 'నాడు పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకంగా దేశంలో ఒకే వ్యక్తి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ పోరాటం చేశారని, తె లివిగా అభివృద్ధి నెపంతో కొందరు పార్టీలు మారడం పరిపాటిగా మారిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగా ఉన్నా ఫిరాయింపుల వల్ల క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని లేఖ ద్వారా అగ్రనేతలు ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీకు తెలిజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ లోని పరిణామాలను జీర్ణించుకోలేకపోతున్నానని, మానసిక వేదనతో లేఖ రాస్తున్నానని ఆవేదన వెలిబుచ్చారు.

## కాంగ్రెస్‌లో కయ్యం.. కానరాని వియ్యం..


**(మొదటిపేజీ తరువాయి)** రేవంత్ తీరు పాత సీసాలో కొత్త సారా అన్నట్టుగా పాత మిత్రులందరినీ కొత్తగా పరిచయం చేస్తున్నట్టు కనిపిస్తున్నదని సహచరులే పెదవి విరుస్తున్నారు. తన వ్యక్తిగత బలాన్ని పెంచుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు తప్ప పార్టీ ప్రయోజనాలను తుంగలో తొక్కేశాడని పలువురు ఒకటి రెండు సందర్భాల్లో బహిరంగంగానే ప్రకటించారు. దానికి తోడు పోచారం కూడా ముఠా నాయకుడిగా వ్యవహరిస్తున్న తీరు మరిన్ని ఆందోళనకు, అభిప్రాయభేదాలకు ఆజ్యం పోస్తున్నట్టుగా మారింది. కలిసొచ్చే వారంతా తనవారు., ఎదురు చెప్పే వారంతా పరాయి అన్నట్టుగా సాగుతున్న పాలనతో రాష్ట్రంలో కాంగ్రెస్ విభిన్న వాతావరణాలను చవిచూస్తున్నది. ఈ క్రమంలోనే తాజాగా జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పార్టీ పరిస్థితి ఎంత ఆందోళన కరంగా ఉందో చెప్పకనే చెబుతున్నది.

# సుప్రీంకోర్టు సీజేఐగా జస్టిస్ సంజీవ్ కన్నా

### ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




**జనపదం, ఢిల్లీ:** భారత సుప్రీంకోర్టు తర్వాతి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ కన్నా నియామకమయ్యారు. ప్రస్తుతం సీజేఐగా జస్టిస్ డీవై చంద్రచూడ్ కొనసాగుతున్నారు. ఆయన నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఆయన తర్వాతి సీజేఐగా సంజీవ్ కన్నా పేరును ప్రతిపాదిస్తూ సిఫారసు చేశారు. ఈ క్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలుపడంతో జస్టిస్ ఖన్నా నియామకాన్ని కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. సీజేఐగా జస్టిస్ ఖన్నా పదవీకాలం నవంబర్ 11 నుంచి అమలులోకి వస్తుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. అదే రోజున ఆయన భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన 2025 మే 13 వరకు అంటే దాదాపు ఏడునెలలు సీజేఐగా కొనసాగనున్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీజేఐ డీవై చంద్రచూడ్ తర్వాత రెండో సీనియర్ న్యాయమూర్తి ఆయననే. ఇటీవల ఆయన పేరును సిఫారసు చేస్తూ కేంద్రానికి లేఖ రాశారు. జస్టిస్ కన్నా జనవరి 18, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. అంతకు ముందు ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తిగా పని చేశారు. జస్టిస్ ఖన్నా మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హన్సరాజ్ ఖన్నా మేనల్లుడు.




## సీఎం సహాయనిధికి రూ. కోటి విరాళం

### సీఎం రేవంత్ రెడ్డికి చెక్ అందజేసి బ్యాంక్ ఆఫ్ బరోడా

**జనపదం, బ్యూరో :** వరద బాధితుల సహాయం కోసం విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. సినీ నటులు, పారిశ్రామిక వేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వరద బాధితులను ఆదుకునేందుకో ప్రముఖ లీడింగ్ బ్యాంకింగ్ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా ముందుకు వచ్చింది. బ్యాంక్ ఆఫ్ బరోడా సిఎంఆర్ఎఫ్ సహాయనిధికి రూ. కోటి విరాళం అందించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ రితేష్‌కుమార్, డీజీఎం ఎంవీఎస్ సుధాకర్ గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సీఎం సహాయ నిధికి విరాళం చెక్కును అందజేశారు.

## జుమ్లా పీఎం.. హౌలా సీఎం..

- ఎవనీ అయ్యకు భయపడేది లేదు..
- కాంగ్రెస్ ప్రజలు ఉరికిచ్చే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి..
- రైతు ధర్నాలో కేటీఆర్.. బీజేపీ, కాంగ్రెస్ దోస్తానీపై సెటైర్లు



**జనపదం, ఆదిలాబాద్ బ్యూరో:** 'రాష్ట్ర ప్రజలు, అందునా రైతుల కోసం ఎంతకైనా తెగిస్తాం. వాళ్ల ప్రయోజనాలను తాకట్టుపెట్ట ఎలాంటి చర్యనైనా వదిలిపెట్టాం. ఈ విషయంలో జైలుకు వెళ్లడానికి కూడా వెనకాడేది లేదు., ఎవనయ్యకైనా భయపడేది లేదు..' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన రైతుల ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రధాని మోదీనేమో రాహుల్ గాంధీ దొంగ అంటడని, అదే మోదీని రేవంత్ రెడ్డి బడేబాయ్ అని పొగడ్తాడన్నారు. అలాగే అదానీ మోసగాడని రాహుల్ అంటాడని, కానీ, ఆదానీ మా దోస్త్ అని రేవంత్ రెడ్డి చెప్పుకుంటాడన్నారు. వీళ్ల మధ్య అన్ని దందా ముచ్చట్లే తప్ప, జనం ప్రయోజనాలు పట్టవని, దందాలు చేసి రాష్ట్రాన్ని దోచుకోవడమే వారి పని అన్నారు.

### ఉరికిచ్చే రోజులుస్తయ్..

తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నేతలను ప్రజలు ఉరికిచ్చి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కేటీఆర్ అన్నారు. తాను హైదరాబాద్ నుంచి ఉదయం ఏడున్నరకే బయలుదేరానని, కానీ కాంగ్రెస్ పాలన ఎట్ల ఉందంటే అన్ని పనులు అస్తవ్యస్తంగా ఉండడంతో ఎంతో ఇబ్బందులు పడ్డామన్నారు. మేడ్చల్ వద్దనే 45 నిమిషాల సమయం పట్టిందని, ఇక డిచ్‌పల్లి వద్ద కొందరు మహిళలు రోడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నా చేస్తున్న దృశ్యాలు కనిపించాయన్నారు. ఏం జరుగుతోందని వారితో మాట్లాడడానికి ప్రయత్నిస్తే తాము పోలీసుల భార్యలమని చెప్పారని, వన్ పోలీసింగ్ కావాలని డిచ్‌పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్నట్టు చెప్పారు. నిరసనకు దిగిన తమను రక్తలు కారేలా ఇడ్చుకెళ్తున్నారని, కాంగ్రెస్ పాలనలో పోలీసోళ్ల కుటుంబీకులమై ఉండి పోలీసులతోనే తన్నులు తినాల్సిన దుస్థితి దాపురించిందని కన్నీటి పర్యంతం అయ్యారన్నారు.

### అంతా లోపలికెళ్లాల్సి ఉంటుంది..

తాను ప్రజల కోసం జైలుకు పోవడానికి రెడీ ఉన్నానని కేటీఆర్ ప్రకటించారు. జనం కోసం, అన్నదాతల ప్రయోజనాల కోసం జైలు జీవితం గడపడానికి తనకేమీ ఇబ్బంది కాదన్నారు. ఎవని అయ్యకు తాను భయపడనని, తప్పకుండా కాంగ్రెస్‌ను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని దుయ్యబట్టారు. అసలు చీటింగ్ కేసులు పెట్టాల్సి వస్తే అలవికాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న ఫోర్ ట్వంటీగాడైన సీఎంపై కేసు పెట్టాలన్నారు. రైతుబంధు ఎగ్గొట్టి, రుణమాఫీ చేయనందుకు రైతులు కేసులు పెట్టాలని, ఉద్యోగాలిస్తామని చెప్పి ఇప్పటి వరకు నోటీఫికేషన్లు ఇవ్వనందుకు యువత కేసులుపెట్టాలన్నారు. అన్యాయానికి గురైన అన్ని వర్గాల వారు కేసులు పెడ్తే కాంగ్రెస్ నాయకులు ఒక్కరు కూడా బయట ఉండరని, అంతా జైల్లో గడపాల్సి వస్తుందన్నారు.

### అతి చేస్తే ఆగమైతరు..

కొందరు పోలీస్ అధికారుల, యంత్రాంగం అతి చేస్తోందని వారంతా ఒళ్లు దగ్గర పెట్టుకుని మసులుకోవాలన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, మంత్రో మరెవరో ఫోన్ చేశారని ఆగం కావొద్దన్నారు. న్యాయం, ధర్మం కోసం నడుచుకోవాలని, ఎక్స్ ట్రాలు చేస్తున్న పోలీసులు, అధికారుల చిట్టా రాసిపెట్టుకుంటున్నామని, మిత్తీతో సహా చెల్లించాల్సి ఉంటుందన్నారు. రేవంత్ రెడ్డి రాజో, చక్రవర్తో కాదని, ఆ మాటకొస్తే చంద్రబాబు, వైఎస్ వంట వారితోనే తలపడ్డామని, ఆఫ్టరాల్ చిట్టినాయుడు ఏపాటి అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే గతంలోనే అడ్డమైన పర్మిషన్లు ఇచ్చారని ఇప్పుడు అది సామాన్యుడికి తీవ్రనష్టంకలిగిస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. వంద రోజుల్లో అన్నీ ఇస్తామని ట్రాక్ మార్చి ప్రజలను రాచిరంపానపెడుతున్న వ్యక్తిపై కేసుపెట్టాలా.., లేదంటే ప్రజల పక్షాన పోరాడుతున్న వారిపై పెట్టాలా.. జనాలే నిర్ణయిస్తారన్నారు. రైతుల మీద కేసులు పెడుతామంటే ఊరుకునే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు.

## తీవ్ర తుపాన్‌గా 'దానా'

**జనపదం, హైదరాబాద్:** వాయవ్య బంగాళాఖాతం లో 'దానా' తీవ్ర తుపానుగా మారింది. దీని ప్రభావంతో తెలంగాణ, ఏపీతోపాటు పశ్చిమబెంగాల్, ఒడిశా, జార్ఖండ్‌లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో దానా ప్రభావం ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఎల్లో అలర్ట్ జారీచేశారు. శుక్ర, శని, ఆదివారాల్లో అనేక జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు పడే అవకాశం ఉందని తెలిపారు.

# అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి

- స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో ముఖాముఖి



**స్పాట్ వాయిస్, సూర్యాపేట** : అభివృద్ధి ఫలాలు సమాజం లోని ప్రతి ఒక్కరికి చేరాలని, ద్వారా మెరుగైన జీవితాలను అందించేందుకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. గురువారం అయన సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. గవర్నర్ కు మొదట రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా రాష్ట్ర గవర్నర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా అధికారులు, ప్రముఖులతో సమావేశ మందిరంలో ముఖాముఖి సమావేశం అయ్యారు. ముందుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూర్యాపేట జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు తెలియజేశారు.



అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 475 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమన్నాడు. స్వచ్ఛభారత్ అనేది కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకించి సూర్యాపేట లాంటి జిల్లాలోని ప్రజలను దారిద్రరేఖ నుండి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

సూర్యాపేట జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు బాగున్నాయని, భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారత పై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు వారు తయారు చేసిన చేతి వృత్తుల ప్రదర్శన లో గుర్తించానని చెప్పారు. అలాగే స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళలను సమాజానికి తెలియజేయాలని అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తిగా పొంది అభివృద్ధి చెందుతారని అన్నారు . మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని, సమాజంలో ఉన్న చివరి మనిషి వరకు అభివృద్ధి ఫలాలు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు .దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు.

సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 96.91శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యతోపాటు, చిన్న చిన్న చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, చిన్న చిన్న పరికరాల వంటివి తెలియజేస్తే వారు ఇంకా విజ్ఞానవంతులు కావడానికి అవకాశం ఉందని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ద్వారా వారు ఎక్కువ జ్ఞానాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని ఆయన చెప్పారు.

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తక్కువ వ్యవదిలోనే దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా,తలసరి ఆదాయంలో సైతం ముందున్న రాష్ట్రంగా ముందుకు వెళుతున్నదని ,ప్రత్యేకించి ఐటి, సాఫ్ట్ వేర్, ఫార్మా ,సైన్స్ రంగాలలో తెలంగాణ దేశంలోనే కాకుండా, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదని, వ్యవసాయంలో సైతం ముందుందని ,28 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను వ్యవసాయానికి కేటించడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఆరు లక్షల ఆయకట్టును సృష్టించవచ్చన్నారు.


## కేంద్ర కమిటీల్లోకి తెలంగాణ ఎంపీలు

- కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఎంపీ చామల
- కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఎంపీ మల్లు రవి

**జనపదం, బ్యూరో :** కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యులుగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నియామకం అయ్యారు. ఈ కమిటీకి కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజు సింగ్ చైర్మన్ గా ఉంటారు. లోక్‌సభ నుంచి ఎనిమిది మంది, రాజ్యసభ నుంచి నలుగురు, అలాగే ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు కలిపి మొత్తం 14 మంది సభ్యులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో తెలంగాణ నుంచి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి కేంద్రం చోటు కల్పించింది.

**కేంద్ర ప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులుగా ఇద్దరు తెలంగాణ ఎంపిలు**

కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా మల్లు రవి నియామకం అయ్యారు. ఈ కమిటీకి కేంద్ర స్కిల్ డెవలప్ మెంట్ శాఖ మంత్రి జయంత్ చౌదరి చైర్మన్‌గా ఉంటారు. లోక్ సభ నుంచి ఏడుగురు మంది, రాజ్యసభ నుంచి ఏడుగురు, అలాగే ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులతో మొత్తం 16 మంది సభ్యులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో తెలంగాణ నుంచి పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, కడియం కావ్యలకు చోటు కల్పించారు.

## వీఆర్వోలను విధుల్లోకి తీసుకుంటాం..

- ధరణి పోర్టల్ పేరును కూడా మార్చుతున్నం
- దోచుకున్న వారిని జైలుకు పంపడం ఖాయం
- ఏదో ఒక కుంభకోణం దీపావళిలోపు పేలుతుంది..?
- వారిని అరెస్టు చేయాలా? లేదా జీవిత కాలం జైల్లో పెట్టాలన్నది చట్టం చూసుకుంటుంది
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




**జనపదం, బ్యూరో :** వీఆర్వోలపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయం తీసుకోనుంది. మళ్లీ వారిని తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు కసరత్తు ప్రారంభించినట్టు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. సియోల్‌లో ఓ మీడియా ఛానల్ ప్రతినిధితో వీఆర్వో ల అంశంపై ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం వ్యవస్థను ధ్వంసం చేసిందని, అందుకే వీఆర్వో వ్యవస్థను మళ్లీ ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు.రాష్ట్రంలోని ప్రతి గ్రామానికో రెవెన్యూ అధికారిని నియమిస్తామన్నారు. దీంతోపాటు ధరణి పోర్టల్ పేరును కూడా మార్చుతున్నామని ప్రకటించారు. ధరణి పేరుతో ఇష్టానుసారం దోచుకున్న వారిని తప్పకుండా జైలుకు పంపుతామని ఆయన స్పష్టం చేశారు.

**గత ప్రభుత్వంలో అవకతవకలు**

పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అనేక కుంభకోణాల్లో ఏదో ఒకటి దీపావళిలోపే టపాసులా పేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో అనేక అవకతవకలు జరిగాయని ఫోన్ ట్యాపింగ్, ధరణి, ఇతర నాలుగైదు కుంభకోణాలు చేశారన్నారు. వారిని అరెస్టు చేయాలా? లేదా జీవిత కాలం జైల్లో పెట్టాలా? అనేది చట్టం చూసుకుంటుందని మంత్రి తెలిపారు. ఆస్తుల రికవరీ కూడా చట్టమే చూసుకుంటుందని మంత్రి పొంగులేటి తెలిపారు. అది ప్రభుత్వ నిర్ణయం కాదని ఆయన స్పష్టం చేశారు. తాతలు, తండ్రుల ఆస్తుల్లాగా చట్టాలను అతిక్రమించి వారు ఫలితాలు అనుభవించారని ఆయన ఆరోపించారు. తాము సియోల్ నుంచి హైదరాబాద్‌లో దిగేలోపే ఆ టపాసులు పేలుతాయని ఆయన అన్నారు.



# సిద్దిపేటకు కదిలొచ్చిన కమిషనర్లు

- విధుల్లో 11 మంది అధికారులు
- స్వచ్ఛ సిద్దిపేటలో చేపడుతున్న పనుల పరీశీలన
- పర్యటించిన 11 పురపాలక సంఘాల కమిషనర్లు, అధికారులు.



**జనపదం, సిద్దిపేట** : స్వచ్ఛ సిద్దిపేట వైపు అడుగులు వేయడానికి మొదలు పెట్టిన ఇంటింటి చెత్త సేకరణ విజయవంతం కావడం., ప్రతి ఇంటి నుంచి వెలువటుతున్న చెత్తను తడి, పొడి, హానికర వేరు చేసి ఇచ్చుటలో గృహ నివాసితులకు అవగాహన కల్పించడంలో సిద్దిపేట పురపాలక సంఘం విజయవంతమైంది. ప్రతిరోజు ఇంటి నుంచి వెలువడి చెత్తను ఏ రకంగా తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి ఇస్తున్నారో రాష్ట్రం లోని 11 పురపాలక సంఘాల కమిషనర్ లు, అధికారులు గురువారం పరిశీలించారు. పట్టణంలో ప్రతి శుక్రవారం, మంగళవారం పొడి చెత్త మిగతా వారాలలో తడి చెత్త వేరు చేసి ఇచ్చి విధానాన్ని పరిశీలించారు. 43 వ వార్డులలో పర్యటిస్తూ గృహ నివాసితులతో మాట్లాడి చెత్త వేరు చేయు విధానం అడిగి తెలుసుకున్నారు.విద్యావర్ధిని పాఠశాలలో విద్యార్థులతో,ఉపాధ్యాయులతో చెత్త వేరు చేయు విధానంపై మాట్లాడారు.

**బయో గ్యాస్ ప్లాంట్..**

సిద్దిపేట పట్టణంలో ఇంటింటి నుంచి సేకరించిన తడి చెత్తను సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో బుస్సాపూర్ లో ఏర్పాటు చేసిన గృహ వ్యర్థాల నుంచి సీఎన్ జీ ఉత్పత్తి చేసే బయో గ్యాస్ ప్లాంట్‌ను సందర్శించారు. గృహాల నుంచి సేకరించిన మొత్తం తడి వ్యర్థాలను మొదట ప్లాంట్‌లో చూర్ణం చేస్తారు. దానిని మూడు రోజుల పాటు జీర్ణక్రియకు ముందు ఉన్న ప్లాంట్‌లో నిల్వ చేస్తారు,. తరువాత దానిని మరొక ట్యాంక్‌లోకి విడుదల చేస్తారు. మీథేన్ గ్యాస్ ఉత్పత్తి అయ్యే ట్యాంక్‌లోకి సిబ్బంది సూక్ష్మజీవులను విడుదల చేస్తారు. మీథేన్ నుంచి సీఎన్ జీ వెలికితీసిన తర్వాత గ్యాస్‌ను సిలిండర్లలో నింపుతారని వారికి సిబ్బంది వివరించటం జరిగింది.

**బయో మైనింగ్..**

చెత్త సమస్య పరిష్కారానికి బుస్సాపూర్ రిసోర్స్ పార్క్ లో చెత్తశుద్ధికి ఇప్పటికే బయోమైనింగ్ ప్రక్రియ జరుగుతోంది, బయో మైనింగ్ ప్రక్రియను అధికారులు పరిశీలించటం జరిగింది.ఈ చెత్త శుద్ధి ద్వారా వచ్చే జీవ ఎరువు–బయోఎర్త్.. పంటలకు ఎరువుగా పనికొస్తుందన్నారు. బయోమైనింగ్‌లో వెలువడే జీవ ఎరువును పరిసరాల్లోని రైతులకు అతి తక్కువ ధరలో అండిస్తున్నమని తెలిపారు. పాత బట్టలను దహనం చేసే ఇన్సినటేటర్ ని మానవ వ్యర్థాలను శుద్ధి చేసే ఎఫ్ ఎస్ అపీ (ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ) పరిశీలించారు.

**పొడి చెత్త సేకరణ కేంద్రం.**

హౌసింగ్ బోర్డ్ వద్ద ఉన్న పొడి చెత్త సేకరణ కేంద్రాన్ని (డీఆర్ సీసీ) సందర్శించడం జరిగింది. పొడి చెత్త ఎంత వస్తుంది, వచ్చిన పొడి చెత్తను కంప్రెసర్ మిషన్ ద్వారా ముద్దగా తయారుచేసి విక్రయానికి తరలించడం వంటి వాటిని అడిగి తెలుసుకున్నారు.

**స్వచ్ఛ బడి పాఠాలు ..**

ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణతోపాటు ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం అన్ని హంగులతో నిర్మించిన స్వచ్ఛ బడిని అధికారులు సందర్శించారు.స్వచ్ఛ బడి నిర్మాణంలో వ్యర్థాలతో రూపొందించిన ప్లాస్టిక్ తో తయారైన ఇటుక, టైల్స్‌ను పరిశీలించారు. పాత బొంగులు, సైకిల్ రీమ్‌లతో స్వచ్ఛ బడిలో నిర్మించిన ప్రహరీ పరిశీలించారు. స్వచ్ఛ బడిలో చెత్త సేకరణ, చెత్తను తడి, పొడి, హానికరమైన చెత్తగా వేరు చేయడం, చెత్తతో సంపదను సృష్టించడం, చెత్తతో ఇండ్లలోనే ఎరువుల తయారీపై అవగాహన కల్పించడం, వ్యర్థ సామగ్రితో వివిధ కళాకృత్తులకు రూపకల్పన, సేంద్రియ ఎరువులతో పూల మొక్కలు, కూరగాయలను సాగుచేయడం వంటి అంశాలపై అన్ని వర్గాలకు పాఠాలు బోధించే డిజిటల్ తరగతి గదిలో అధికారులు కూర్చుని పట్టణంలో జరిగే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానాలని వీక్షించడం జరిగింది. స్వచ్ఛ బడి సందర్శనకు వచ్చిన అధికారులకు జ్ఞాపికగా అగర్బత్తి (కొబ్బరి పీచుతో తయారయ్యాయి),స్టీల్ వాటర్ బాటల్, సేంద్రియ ఎరువు,కలము ఇవ్వడం జరిగింది. అనంతరం కోమటి చెరువు సందర్శించడం జరిగింది కార్యక్రమంలో చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు గారు,కమిషనర్ అశ్రిత్ కుమార్ గారు,వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు గారు,కౌన్సిల్ సభ్యులు, 11 పురపాలక సంఘాల కమిషనర్ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పంట పొలాల్లో పాఠశాల!

**దారి లేక విద్యార్థుల అవస్థలు**

**స్పాట్ వాయిస్, మహబూబాబాద్** : కేసముద్రం మండలం ధర్మారం తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పంట పొలాల్లో ఉండడం వల్ల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 12 మంది విద్యార్థులు నిత్యం పొలం గట్టు వెంట పాఠశాలకు వెళ్లి రావడం కష్టంగా మారింది. తండా నుండి పాఠశాలకు దాదాపు ఫార్లాంగు దూరం పూర్తిగా సరైన రోడ్డు లేక పొలం గట్టు పైనే నడిచి వెళ్లాల్సి వస్తుండడంతో చిన్న పిల్లలు అనేక సార్లు జారీ పొలంలో పడిపోతున్నారు. ప్రభుత్వం స్పందించి పాఠశాలకు 'రహదారి' సౌకర్యం కల్పించాలని తండావాసులు కోరుతున్నారు.



## పీసీసీ చీఫ్ ను కలిసిన ఎమ్మెల్యేలు వివేక్, రాజగోపాల్ రెడ్డి

**జనపదం, బ్యూరో** : టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కలిశారు. గురువారం మహేశ్‌కుమార్ గౌడ్ ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్‌లో ఎన్ఎస్‌యూఐ నుంచి టీపీసీసీ స్థాయికి ఎదిగిన వ్యక్తి మహేశ్ కుమార్ గౌడ్ అని వారు పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వివేక్, రాజగోపాల్ రెడ్డి తెలిపారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ జరుగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యేలు పీసీసీ అధ్యక్షుడిని కలవడం విశేషం.



## బాణా సంచా దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి..

**జీహెచ్ ఎంసీ కమిషనర్ ఇలంబర్తి**

**జనపదం, హైదరాబాద్ సిటీ** : హైదరాబాద్ నగరంలో దీపావళి పండగకు బాణసంచా విక్రయించే దుకాణాదారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి వెల్లడించారు. రిటైల్ దుకాణాలకు రూ.11 వేలు, హోల్ సేల్ దుకాణాలకు రూ.66 వేలు లైసెన్స్ ఫీజు నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. బాణ సంచా దుకాణాలను ఫుట్‌పాత్లు, జనావాసాల మధ్య ఏర్పాటు చేయవద్దని ఆయన సూచించారు. బస్తీలు, కాలనీలకు దూరంగా మైనానాలు, పెద్ద పెద్ద హాల్స్ లో తగిన ఫైర్ సేఫ్టీతో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే అందుకు దుకాణదారులే బాధ్యత వహించాలన్నారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన ఉత్తర్వులు, న్యాయస్థానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలన్నారు. కొన్ని రకాల టపాసుల అమ్మకాలపై నిషేదం అమల్లో ఉన్నందున వాటి అమ్మకాలకు అనుమతి లేదన్నారు.

## 5 క్యాన్సర్, 74 ట్రామా సెంటర్లు

- ప్రధానంగా 4 రోగాలపై దృష్టి
- మెదక్ మెడికల్ కళాశాల ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర్
- హాజరైన ఇన్ చార్జి మంత్రి కొండా సురేఖ

**జనపదం, మెదక్ :** రాష్ట్రంలో 5 క్యాన్సర్ ఆసుపత్రులతో పాటు జాతీయ రహదారులపై అత్యవసర చికిత్స కోసం 74 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా ప్రకటించారు. ప్రధానంగా మధుమేహం, బీపీ, గుండెపోటు, క్యాన్సర్ రోగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇవి 1,2,3వ స్టేజికి వచ్చే వరకు దృష్టి పెట్టకపోవడంతో ప్రాణానికి హానికరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్యారంటివ్ కేర్ గా ప్రతి జిల్లాలో మొబైల్ స్క్రీనింగ్ యూనిట్, 5 క్యాన్సర్ సెంటర్లు, ఎంఎన్ జె ఆసుపత్రి హబ్ గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. గురువారం మెదక్ మెడికల్ కళాశాలను ఇంచార్జి మంత్రి కొండా సురేఖతో కలిసి దామోదర్ ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి దామోదర్ మాట్లాడుతూ వైద్యం అంటే ఎంత సేవ చేసిన ప్రజలకు తృప్తి ఉండదన్నారు. 90 శాతం వైద్యం జిల్లాల్లోనే అందాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ పెరిగినందున ప్రమాదాలు జరిగిన మొదటి గంటలో ప్రాథమిక వైద్యం అందించేందుకు 74 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మెదక్ మెడికల్ కళాశాల సొంత భవన నిర్మాణం కోసం రూ.187 కోట్లు మంజూరు చేసి 40 రోజుల్లో భూమి పూజ చేస్తామని మంత్రి ప్రకటించారు. ఇప్పటికే 20 ఎకరాల భూమి సేకరించామని, వచ్చే విద్యా సంవత్సరం నుండి మెదక్ లో నర్సింగ్, పారా మెడికల్ కళాశాల మంజురు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. 220 పడకల అసువత్రి ఏర్పాటు చేస్తామన్నారు. నేటి వైద్య విద్యార్థులు గొప్ప వైద్యులుగా ఎదగాలని ఆకాంక్షించారు. గొప్పగా సేవ చేసే వృత్తి వైద్య వృత్తి, సేవా దృక్పతం ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్యం అందిచడం ప్రభుత్వం ధ్యేయమన్నారు. సామాన్యుడికి ప్రభుత్వ వైద్యం అందాలన్నారు.

**మంచి వైద్యులుగా ఎదగాలి: మంత్రి కొండా**

మంచి వైద్యులుగా ఎదిగి సమాజానికి సేవలు అందించాలని ఇంచార్జి మంత్రి కొండా సురేఖ అన్నారు. వైద్యుడు నిరంతర విద్యార్థి అని, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి దామోదర్ ను కోరారు. చిన్న చిన్న విషయాలకు ఆత్మస్థైర్యం కోల్పోకుండా తల్లి దండ్రుల ఆశయాలు నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మోదీ హయాంలో దేశంలో 7 ఎయిమ్స్ ఉంటే 23కు పెంచామని, దేశంలో లక్షా 7 వేలకు ఎంబీబీఎస్ సీట్లు పెంచినట్లు పేర్కొన్నారు.



మెదక్ మెడికల్ కళాశాల మంజూరు విషయంలో కేంద్ర, రాష్ట్రాల సహకారం తీవ్రంగా ఉందన్నారు. పేరున్నా మెదక్ జిల్లా చాలా వెనకబాటుకు గురైందన్నారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ కు చారిత్రక దినం అన్నారు. మరింత నాణ్యమైన వైద్యం అందే అవకాశం కలిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ... నేను వైద్యుడినే వైద్యుల కష్టాలు తెలుసు తీర్చేందుకు పని చేస్తా అన్నారు. మాటలు కాకుండా చేతల్లో చూపిస్తా అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్, పరిశ్రమల కార్పొరేషన్ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, ప్రిన్సిపాల్ రవీందర్ కుమార్, డీఎంహెచ్ఓ డా.శ్రీరాం, డీసీహెచ్ డా. శివదయాళ్, డీహెచ్ సూపరింటెండెంట్ డా. కిరణ్ రెడ్డి, ఆర్డీవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేత పుల్లయ్య అరెస్ట్...

- అడ్డుకున్న కార్యకర్తలు
- ఖడించిన బీఆర్ఎస్ నేతలు

**జనపదం, ఖమ్మం** : బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా నాయకులు, పార్టీ చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్యను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. పుల్లయ్యను అరెస్ట్ చేస్తున్న సమయంలో పార్టీ కార్యకర్తలు, మహిళలు, పోలీసులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత పరిస్తితి ఏర్పడింది. ఇటీవల లచ్చగూడెంలో రైతు గూనె ప్రసాద్ విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. ఆ ఘటనను నిరసిస్తూ మృతుని బంధువులు ధర్నా చేస్తుండగా పుల్లయ్య పోలీసుల విధులకు ఆటంకం కలిగిం చారనే నేపంతో ఆయనతో పాటు మరొకరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం వైరా సీఐ సాగర్ ఆధ్వర్యంలో పోలీసులు పుల్లయ్యను ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని, పోలీస్ వాహనలో తరలించారు. ఏ కారణంతో తమ నాయకుడిని అరెస్ట్ చేస్తున్నారంటూ గ్రామస్తులు పోలీస్ వాహనాన్ని అడ్డుకుని, వాదనకు దిగడంతో కొద్ది సేపు వాగ్వాదం జరిగింది. అయ్యప్ప మాలలో వున్న 70 ఏళ్ల పుల్లయ్యను అరెస్ట్ చేసిన తీరును కార్యకర్తలు తప్పుబట్టారు.

**అరెస్టు అక్రమం :ఎమ్మెల్సీ**

పెంట్యాల పుల్లయ్య పై కేసులు పెట్టి, అరెస్ట్ చేయడాన్ని బీఆర్ఎస్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఇది రాజకీయ ప్రేరేపిత చర్యని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విమర్శించారు. ఈ చర్య ప్రజాస్వామ్య విలువలను, న్యాయ వ్యవస్థను దెబ్బ తీసేదిగా వుందని పేర్కొన్నారు. అయ్యప్ప దీక్షలో ఉన్న వ్యక్తిని టెర్రరిస్టులాగా అరెస్ట్ చేయడం, పోలీసులు హిందూ సంప్రదాయాలు, విశ్వాసాల మీద దాడి చేయడమేనన్నారు. అరెస్ట్ సందర్భంగా మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వైరా పోలీస్ అధికారుల పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**స్టేషన్ల చుట్టూ తిప్పడం బాధాకరం**

పుల్లయ్యను ఒక ఉగ్రవాదిలా పోలీసులు అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పడం బాధాకరమని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజు అన్నారు. మధిర పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలీసులు అధికార పార్టీ నాయకుల మాట విని రౌడీల్లా వ్యవహరించారని విమర్శించారు. పోలీసులు కాంగ్రెస్ నాయకుల చెప్పు చాతల్లో ఉన్నారని ఆరోపించారు. లచ్చగూడెంలో రైతు చని పోతే బాధిత కుటుంబానికి అండగా ఉన్న పుల్లయ్యపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం దారుణమన్నారు. న్యాయం కోసం పోరాడే నాయకులపై ఉద్దేశ్యపూర్వకంగా కేసులు పెట్టి, వేధించడం అక్రమమని పేర్కొన్నారు. ఆయనపై పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని కమల్ రాజు డిమాండ్ చేశారు.



# న్యూజిలాండ్‌ను వణికించిన సుందర్

- పుణే టెస్టులో పట్టుబిగిస్తున్న భారత్
- కివీస్259 పరుగులకే ఆలౌట్
- ప్రతీకారం తీర్చుకునేందుకు రెడీ

జనపదం,ముంబై: తొలి టెస్టులో దారుణ పరాభవంతో రగిలిపోతున్న భారత జట్టు పుణే టెస్టులో పట్టుబిగిస్తోంది. స్పిన్నర్లు చెలరేగడంతో కివీస్‌ను 259 పరుగులకే ఆలౌట్ చేసింది. సిరీస్ సమం చేయాలంటే గెలవక తప్పని మ్యాచ్‌లో తొలి రోజే కివీస్‌కు కుప్పకూల్చి ఒత్తిడిలో పడేసింది. రంజీల నుంచి వచ్చిన వాషింగ్టన్ సుందర్(7/49) ఏడు వికెట్లతో కివీస్ నడ్డివిరిచాడు. రవిచంద్రన్ అశ్విన్(3/64) సైతం ఓ చేయి వేయడంతో న్యూజిలాండ్ బ్యాటర్లు తోకముడిచారు. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ వికెట్ నష్టానికి 16 పరుగులు చేసింది. యువ కెరటాలు శుభ్‌మన్ గిల్(10 నాటౌట్), యశస్వీ జైస్వాల్ (6 నాటౌట్)లు క్రీజులో ఉన్నారు. బెంగళూరు టెస్టులో ఓటమితో తేరుకున్న టీమిండియా పుణేలో ప్రతీకారం తీర్చుకునేందుకు రెడీ అయింది. స్పిన్ పిచ్‌పై కుర్రాడు వాషింగ్టన్ సుందర్, అశ్విన్‌లు తమ తడాఖా చూపించారు. తొలుత అశ్విన్ మూడు వికెట్లు పడగొట్టి బ్రేకిస్తే.. ఇక సుందర్ మిడిలార్డర్, టెయిలెండర్ల పని పట్టాడు. అర్ధ శతకాలతో ప్రమాదకరంగా మారిన రచిన్ రవీంద్ర (65)ను బౌల్డ్ చేసి తొలి వికెట్ సాధించిన సుందర్.. వరుసగా చివరి 7 వికెట్లు తీసి తనపై కోచ్, కెప్టెన్‌లు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. సుందర్ ధాటికి డారిల్ మిచెల్(18), టామ్ బ్లండెల్(3), గ్లెన్ ఫిలిఫ్స్(9), శాంట్నర్(33), సౌథీ(5), అజాజ్ పటేల్(4)లు పెవిలియన్‌కు క్యూ కట్టారు.

# అగ్రతాంబూలం ఆంధ్రాకే..

- అమరావతి రైల్వే లైన్‌కి కేంద్ర కేబినెట్ ఆమోదం
- ఎర్రుపాలెం నుంచి నంబూరు వరకు కొత్త లైన్
- కృష్ణానదిపై 3 కిలోమీటర్ల బ్రిడ్జి నిర్మాణం
- ఖమ్మం, విజయవాడ, గుంటూరు జిల్లాల మీదుగా కొత్త ట్రాక్..: రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్
- బిహార్ కు పెద్దపీటే..




**జనపదం, అమరావతి :** అమరావతి రైల్వే లైన్‌కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 57 కిలోమీటర్ల పొడవున కొత్త రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించింది. రూ.2,245 కోట్లతో రైల్వే లైన్ నిర్మాణం చేస్తుంది. ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు కొత్త లైన్‌కు కేంద్రం శ్రీకారం చుట్టింది. కొత్తగా కృష్ణానదిపై 3 కిలోమీటర్ల మేర బ్రిడ్జి నిర్మాణం చేపట్టనుంది.

**హైదరాబాద్, చెన్నై, కోల్‌కతాకు అనుసంధానం**

అమరావతి నుంచి హైదరాబాద్, చెన్నై, కోల్‌కతాకు అనుసంధానిస్తూ కొత్త లైన్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. దీంతో మధ్య, ఉత్తర భారతంతో దక్షిణ భారతదేశం అనుసంధానం మరింత సులువుకానుంది. అమరలింగేశ్వర స్వామి, అమరావతి స్థూపం, ధ్యానబుద్ధ, ఉండవల్లి గుహల గుండా రైల్వే మార్గం ఉండనుంది. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను అనుసంధానిస్తూ నిర్మాణం కొనసాగనుంది. ఈ లైన్ నిర్మాణం ద్వారా కూలీలకు 19 లక్షల పనిదినాలు ఉపాధి కల్పన జరగనుంది. పర్యావరణానికి హాని కలుగకుండా ఉండేందుకు 25 లక్షల చెట్లు నాటాలని నిర్ణయం తీసుకున్నారు. కృష్ణానదిపై 3.2 కి.మీ పొడవైన బ్రిడ్జ్ నిర్మాణం సాగనుంది. తెలంగాణ రాష్ట్రంలో గల ఖమ్మం జిల్లా, ఏపీలో ఎన్‌టీఆర్ విజయవాడ, గుంటూరు జిల్లాల్లో కొత్త రైల్వే లైన్ నిర్మాణం సాగనుంది.

**అమరావతి రైలు మార్గానికి తొలి అడుగు...**

అమరావతి రైలు మార్గానికి తొలి అడుగుపడింది. ఐదేళ్లుగా వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గురైన రాజధాని రైలు మార్గానికి కూటమి ప్రభుత్వంలో తొలి ఏడాదిలోనే నిధులు కేటాయించారు. తొలిసారిగా రూ.50.01 కోట్ల నిధులను కేటాయించడంతో సాధ్యమైనంత త్వరలో పనులు ప్రారంభమవుతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అమరావతి రైలుతో పాటు గుంటూరు రైల్వే డివిజన్‌కి సంబంధించి కొత్త ప్రాజెక్టులు, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న వాటిని మరింత ముందుకు తీసుకెళ్లేలా కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపు చేపట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని ప్రాజెక్టులకు రూ.1100 కోట్లకు పైగా నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే.

**అమరావతికి ప్రత్యక్ష కనెక్టివిటీ..**

అమరావతి, బిహార్‌కు సంబంధించి రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మొత్తం రూ. 6,789 కోట్ల రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదించింది. ఏపీ రాజధాని అనుసంధానానికి 57 కి.మీ, బిహార్‌లో 256 కి.మీ రెండు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త లైన్ ప్రతిపాదన ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిత రాజధాని అమరావతికి ప్రత్యక్ష కనెక్టివిటీని అందిస్తుందని రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారు. పరిశ్రమలు నెలకొల్పడానికి, ప్రజా రవాణాకు ఉపయోగపడనుందని వివరించారు. దీంతో రద్దీని తగ్గిస్తుందని తెలిపారు.



# మూసీ పక్కవన్నీ ప్రభుత్వ భూములు కావు

**బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అత్తాపూర్ పరిసరాల్లో పర్యటన.. డబ్బుల మూటల కోసమే సీఎం ఎత్తుగడని వ్యాఖ్య**

**జనపదం, హైదరాబాద్ సిటీ:** చెరువుల పక్కన, మూసీ పక్కన ఉన్నవన్నీ ప్రభుత్వ భూములు కావని, పట్టా భూములు కూడా ఉన్నాయని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆ భూముల్లోని చాలామంది బ్యాంక్ రుణాలు పొంది ఇండ్లను కట్టుకున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు అత్తాపూర్ మూసీ పరివాహక ప్రాంతంలో ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన అనేది పేదల కోసం కాదని, కేవలం డబ్బు సంచుల కోసం సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలింగ్ చేస్తున్నారని ఆరోపించారు. దుర్గంధంతో కూడిన మూసీ నదిని శుభ్రం చేయడాన్ని తాము వ్యతిరేకించబోమన్నారు. అయితే మూసీ పరివాహక ప్రాంతంలో పేదల భూములను లాక్కొని పెద్దలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మూసీ, చెరువుల పక్కన ఉన్నవాళ్ళకు నాలుగు నెలలుగా కంటిమీద కునుకు లేకుండా పోయిందని అన్నారు. పొట్టచేత పట్టుకుని హైదరాబాద్ కు వచ్చి ఒక తరం త్యాగం చేసి ఇండ్ల స్థలాలను కొనుక్కున్నారని అన్నారు. అయితే అర్ధరాత్రి వచ్చి ఇళ్లు కూలగొడుతున్నారని ప్రజలు గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఈటల మండిపడ్డారు. లక్షల రూపాయల విలువైన ఇండ్ల స్థలాలను లాక్కొని డబుల్ బెడ్ రూం ఇస్తామంటే ఎట్లా అని ఆయన ప్రశ్నించారు.

## జేసీబీలను అడ్డుకునైనా కూల్చివేతలు ఆపుతాం

**బీజేపీ ఎల్పీనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



జేసీబీలకు అడ్డంగా పుడుకుని మరీ మూసీలో ఇండ్ల కూల్చివేతలను ఆపుతామని బీజేపీ ఎల్పీనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని లంగర్ హౌస్, జియాగూడ మూసీ పరివాహక ప్రాంతాల్లో బీజేపీ ఎమ్మెల్యే రామారావుతో కలిసి మహేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మూసీ ప్రాంత నివాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 50 సంవత్సరాల నుంచి నివసిస్తున్న తమను ఇప్పుడు వచ్చి వెళ్లిపోవాలని హుకుం జారీ చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మూసీ ప్రాంత నిరుపేదలకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో ఇండ్ల స్థలాలు ఇచ్చిన తర్వాతే వారి ఇండ్లను కూల్చాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాంత పేదల సమస్యలను పరిష్కరించకుండా ఇండ్లను కూలగొడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పేదలకు అండగా బీజేపీ నిలబడుతుందన్నారు.

# మా ఇష్టం.. ఎవరేడపోతే మాకేంటి..



- మమ్మల్ని అడిగేదెవరు..
- మంత్రుల ఇష్టారీతి టూర్లు..
- ప్రజాపాలన గాలికి..
- కష్టాల్లో జనం., జల్సాల్లో నేతలు..
- చుట్టుముట్టిన సమస్యలు..
- రాష్ట్రంలో ఉక్కిరిబిక్కిరి పరిస్థితి..

**జనపదం, బ్యూరో:** రాష్ట్రంలో ప్రజలు ఆయోమయంలో ఉన్నారు. ఏ సెక్టర్ తీసుకున్నా, ఏ వర్గపు జనాలను చూసిన తీవ్ర అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే ఓ వైపు ఏఈవోలు ఆందోళనలో ఉండగా, తాజాగా కానిస్టేబుళ్ల కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. అప్పగించిన విధులు చేయకపోతే చర్యలు తీసుకోవడం విన్నాం కానీ, తలకు మించిన భారమేసి చేయకపోతే కఠినంగా వ్యవహరిస్తున్న ప్రత్యక్ష అనుభవాన్ని ఇప్పుడు రేవంత్ సర్కార్ దూకుడు దయవల్ల అనుభవంలోకి తెచ్చుకున్నాం. సర్వేకు అంగీకరించడం లేదని ఏఈవోలను ఉన్నఫలంగా సస్పెండ్ చేయడానికి కూడా వెనకాడని తీరుపై వారు తీవ్ర ఆవేదన వెలిబుచ్చుతున్నారు. అదే సమయంలో కానిస్టేబుళ్ల కుటుంబాలు తమకు కనీసం కుటుంబ సమేతంగా గడిపే వెసులుబాటుకైనా నోచుకోనివ్వడం లేదని రోడ్డెక్కి నిరసన తెలుపుతున్నారు.

**కాంపిటీషన్ వెరీ టెన్షన్..**

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి మరో రకమైన గోడు. కనీసం ప్రభుత్వం తమ గోడును పట్టించుకున్న దాఖలాలు కూడా లేవని వారు వాపోతున్నారు. తప్పని సరై కోర్టులను ఆశ్రయిస్తున్నా న్యాయం దక్కడం లేదని పలువురు పెదవి విరుస్తున్నారు. సరైన నిర్ణయం జరగకముందే పరీక్ష తేదీలను ప్రకటించి రాస్తేరాయండి.. లేదంటే మీ సావు మీరు సావండి అన్నట్టుగా వ్యవహరిస్తున్న రేవంత్ సర్కార్ పై వారు గుర్రుగా ఉన్నారు. ఈ క్రమంలోనే పలువురు గ్రూప్ 1 అభ్యర్థులు పరీక్షలకు కూడా హాజరుకాని దుస్థితి దాపురించింది. పరీక్షల విషయంలో గ్రూప్ 4 అభ్యర్థులు నిరసనలకు దిగిన విషక్ష్ తెలిసిందే. ఇలా నిరుద్యోగులంతా తీవ్ర టెన్షల్ లో కొట్టుమిట్టాడుతుంటే సర్కార్ పెద్దలు మాత్రం విహారాల్లో మునిగితేలుతున్నారని పలువురు అభ్యర్థులు బహిరంగంగానే పేర్కొంటున్నారు.


**ఒక్కొక్కరిది ఒక్కో రకం..**

చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలోని ప్రతి సెక్టార్ వారిది ప్రత్యేక సమస్యతో కూడిన ఆందోళనే. విద్యుత్ ఉద్యోగులు ఇప్పటికే రోడ్డెక్కగా., ఉచిత ప్రయాణంతో సమస్యలు పెరిగాయని విద్యార్థులు రోడ్డెక్కుతున్నారు. మహిళా ప్రయాణికుల వరంతో తమకు శాపం పట్టుకుందని వాపోతున్నారు. కనీసం విద్యాసంస్థలకు వెళ్లడానికి కూడా సరిపడ సర్వీసులు సమకూర్చకపోవడంతో ప్రయాణం తీవ్ర భారంగా మారిందని నిరసనలకు దిగుతున్నారు.

**కాంపిటీషన్ వెరీ టెన్షన్..**

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి మరో రకమైన గోడు. కనీసం ప్రభుత్వం తమ గోడును పట్టించుకున్న దాఖలాలు కూడా లేవని వారు వాపోతున్నారు. తప్పని సరై కోర్టులను ఆశ్రయిస్తున్నా న్యాయం దక్కడం లేదని పలువురు పెదవి విరుస్తున్నారు. సరైన నిర్ణయం జరగకముందే పరీక్ష తేదీలను ప్రకటించి రాస్తేరాయండి.. లేదంటే మీ సావు మీరు సావండి అన్నట్టుగా వ్యవహరిస్తున్న రేవంత్ సర్కార్ పై వారు గుర్రుగా ఉన్నారు. ఈ క్రమంలోనే పలువురు గ్రూప్ 1 అభ్యర్థులు పరీక్షలకు కూడా హాజరుకాని దుస్థితి దాపురించింది. పరీక్షల విషయంలో గ్రూప్ 4 అభ్యర్థులు నిరసనలకు దిగిన విషక్ష్ తెలిసిందే. ఇలా నిరుద్యోగులంతా తీవ్ర టెన్షల్ లో కొట్టుమిట్టాడుతుంటే సర్కార్ పెద్దలు మాత్రం విహారాల్లో మునిగితేలుతున్నారని పలువురు అభ్యర్థులు బహిరంగంగానే పేర్కొంటున్నారు.

ఇక అన్నదాతలను రోడ్డుపైకి తీసుకొచ్చి కంటిన్యూయేషన్ గా తిప్పుతున్న ఘనత రాష్ట్ర సర్కార్ పెద్దలదే అంటే అతిశయోక్తి కాదు. ఆర్భాటంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఆగం చేస్తున్న ప్రభుత్వ పెద్దలను నిలదీయడానికి రైతన్న ఆందోళనతో రోడ్డెక్కుతున్నారు. మాఫీతో మొదలైన నిరసనలు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. రైతుబంధు గాలికి పోయిందని, భరోసా ఊసే లేకుండా చేసేలా ఉన్నారని, మాఫీ చేయక విస్మరించారని ఇలా ఎన్నో కారణాలతో రైతులు నిలదీతలు చేస్తుంటే పొంతన లేని మాటలతో మంత్రులు పాలనపై మరింత అనుమానాలను రేకెత్తిస్తున్నారు. యాడాదికొక్కసారి జరుపుకునే పెద్దపండుగ బతుకమ్మకు ఆడబిడ్డ చీరను దూరం చేశారని మహిళలంతా శాపనార్థాలు పెడుతుంటే కడుపు కాల్చే స్థితి కల్పించారని నేతన్నలు బలవన్మరణాలకు దిగుతున్నా పట్టించుకునే వారే లేరని వాపోతున్నారు.



ఇక హైడ్రా హడలెత్తిస్తున్న తీరు అంతా చూస్తున్నదే అయినా ఏ ఒక్క సర్కార్ నేత ఉపశమనం కల్పించడానికియత్నిస్తున్నదాఖలాలు లేకపోవడం మరీ ఆందోళన కలిగించే విషయం. ఇలా రాష్ట్రమంతా పుట్టెడు దు:ఖంలో మునుగుతుంటే అమాత్యులేమో ఎంచక్కా ఎంజాయ్ చేస్తూ కాలాన్ని ఆస్వాదిస్తున్నారు. వారి టూర్లు సామాన్యుడికి ఒనగూరేది ఉందో లేదోగానీ ప్రస్తుతం అయితే సీఎం అండ్ కంపెనీ మీద తీవ్ర ఆగ్రహాన్ని మాత్రం తెప్పిస్తున్నది. ఇక ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి కేరళ టూర్ లో.., మంత్రులు పొంగులేటి, పొన్నం సౌత్ కొరియా పర్యటనలో.., మంత్రి తుమ్మల మలేషియాలో.., చాలాచాలా బిజీగాఉన్నారు. లోకల్ లో ఉన్న నేతల్లో మంత్రి సురేఖ కోర్టులకు వెళ్లడమే పనిగా పెట్టుకున్న టూర్ లో తలమునకలయ్యారు.

ఇక ఇదంతా ఒకటైప్ అయితే మంత్రి కోమటిరెడ్డి మరీ వైరైటీ. ప్రజలేమైతేనేం తనకు హెలీకాప్టర్ కావాలని అలిగిన ఆయన తీరును ఎలా అర్థం చేసుకోవాలో అని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పర్యటనల కోసం హెలికాప్టర్ కావాలంటూ ఇటీవల సీఎంఓతో పాటు ప్రొటోకాల్ అధికారులతో వాగ్వాదానికి దిగిన విషయం తెలిసిందే. ఇలా మంత్రులంతా ప్రజా సమస్యలను గాలికి వదిలి వారు మాత్రం గాలిమోటార్లలో పర్యటనల మీద పర్యటనలు చేస్తే ఇస్తున్న సందేశాన్ని ఎలా అర్థం చేసుకోవాలో అస్సలే అర్థంగానీ దుస్థితి.



# బిడ్డా... రెడ్ బుక్ ఓపెన్ చేస్తా..

**(మొదటిపేజీ తరువాయి)** మీడియాను దుబాయ్, సింగపూర్ కేంద్రంగా వారు నడిపిస్తున్నారని ఆయన ఆరోపించారు. బయటి దేశాల నుంచి సోషల్ మీడియా హ్యాండిల్ నడిపించడంతో పోలీసులకు దొరకడం లేదని ఇబ్బంది అవుతుందని ఆయన తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో కావాలనే తమపై బురద జల్లుతున్నారని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. తమ సోషల్ మీడియా ప్రజాస్వామ్యయుతంగా నడుస్తుందని ఆయన తెలిపారు. గురువారం విలేకరులతో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చిట్‌చాట్ చేశారు.

**10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలిచ్చాం...**

ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచిపనులపై ప్రజల మనసుల్లో అపనమ్మకాలను పెంచుతున్నాయన్నారు. ప్రతిపక్షాలు వాస్తవాలు మాట్లాడితే బాగుంటుందని సూచించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ప్రతిపక్షాల మాయలో పడకుండా వాస్తవాలను గ్రహించాలని సూచించారు. బీఆర్ఎస్ 10 ఏళ్లలో 70 వేల ఉద్యోగాలు ఇస్తే తాము కేవలం 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన పది నెలల్లోనే పేదలు, రైతులు, మహిళల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశామని పేర్కొన్నారు. హైడ్రా ద్వారా చెరువులు, కుంటల ఆక్రమణదారులకు భయం పుట్టేలా చేశామని హైదరాబాద్‌లో చెరువులు, నాలాలు ఆక్రమించి వర్షపు నీరు కాలువల్లోకి వెళ్లకుండా చేసి చిన్న వర్షాలకే నగరం జలమయం అయ్యేలా చేస్తే బాగుంటుందా అని ఆయన ప్రశ్నించారు. మూసీనది ప్రక్షాళనతో పరీవాహక ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా జీవించేలా చేస్తామని, మూసీ నదికి పర్యాటక శోభ తెస్తామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌తో పాటు తమ కాంగ్రెస్ హయాంలో కూడా కొంత ఆక్రమణలు జరిగాయన్నారు. బీజేపీ నాయకులు మూసీ చుట్టూ తిరుగుతున్నారని, వాళ్లకు అక్కడ ఏమీ జరుగుతుందో అర్థం అవుతుందని తెలిపారు. నిజాయితీగా బీజేపీ నాయకులు మూసీ పర్యటన చేస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. కాళేశ్వరం లక్ష కోట్లు ఏమయ్యాయని, మూసీకి అంత అవుతాయని ఎందుకు అనుకుంటున్నారని ఆయన అన్నారు.

**ఏం చేసినా తప్పేనా..?**

ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ హైదరాబాద్‌లో ఎక్కువగా ఉంటున్నారని, ఆమె సమయం ఇవ్వక పోతే ఇవ్వలేదని, ఇస్తే ఆమెపై తప్పుడు ప్రచారం చేయడం తగదని అన్నారు. కొందరు పని కట్టుకొని ఆమెపై విషప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లినా తప్పే, ఇన్‌ఛార్జీ హైదరాబాద్‌లో ఉన్న తప్పేనా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీలో జాయిన్ అయినపుడు జీవన్ రెడ్డి వ్యతిరేకించారని తెలిపారు. జీవన్‌రెడ్డి బాధలో ఉన్నారని, ఆ బాధలో ఆయన ఏదో మాట్లాడుతున్నారని, జగిత్యాలకు సంబంధించి మంత్రి శ్రీధర్‌బాబు నివేదిక పార్టీకి అందచేస్తారని ఆ తరువాతే తాము నిర్ణయం తీసుకుంటామన్నారు. జీవన్ రెడ్డికి కోపం త్వరలోనే తగ్గుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేయడంతో బీఆర్ఎస్‌లోని కొంతమంది ఎమ్మెల్యేలు మాకు సపోర్ట్ చేశారని ఆయన తెలిపారు. తమకు అసెంబ్లీ ఎన్నికల్లో 63 సీట్లు కాకుండా 80 సీట్లు వస్తే బాగుండేదని, చేరికలపై ఒక్కొక్కరికి ఒక్కో అభిప్రాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**హత్యా రాజకీయాలకు తావులేదు..**

తెలంగాణలో హత్య రాజకీయాలకు తావు ఉండదని, జగిత్యాల హత్య కేసుకు సంబంధించి విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలుస్తాయని ఆయన తెలిపారు. పాత, కొత్త నేతలను కలుపుకుని ఇందిరమ్మ కమిటీలో అవకాశం కల్పిస్తున్నామన్నారు. రెండు నామినేటెడ్ పదవులు ఏ ఒక్కరికీ ఇచ్చే అవకాశం లేదని ఆయన తెలిపారు.




# అంతా శుభమే..

**(మొదటిపేజీ తరువాయి)** సమస్యలపై వారితో చర్చలు జరిపారు. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో సీఎం, డిప్యూటీ సీఎం 51 అంశాలపై ఉద్యోగ జేఏసీ నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటోన్న సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉందన్నారు. ముందుగా వారి సమస్యలపై అధ్యయనం అవసరమన్నారు. అందుకోసం ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క చైర్మన్ గా, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా, కె.కేశవరావు ప్రత్యేక ఆహ్వానితులుగా త్వరలోనే కెబినెట్ సబ్ కమిటీని నియమిస్తామని హామీ ఇచ్చారు. ఆ కమిటీ దీపావళి తర్వాత శాఖల వారీగా సమావేశాలు నిర్వహిస్తుందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ సమావేశం తొలి మెట్టు అన్న సీఎం డీఏ ల విషయంలో నేడు సాయంత్రంలోగా నిర్ణయం ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జీవో 317పై కమిటీ నివేదిక సమర్పించిన నేపథ్యంలో కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా ఈ భేటీలో ప్రధానంగా పెండింగ్ లో ఉన్న 5 డీఏలు, బిల్లులు, హెల్త్ కార్డులు, పీఆర్సీ, సీపీస్ రద్దు, 317 జీవోపై చర్చించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఆయా అంశాల్లో నెలకొన్న ఇబ్బందులను ఉద్యోగ సంఘాల నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై తక్షణమే సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. సీఎంతో భేటీ తర్వాత మీడియాతో మాట్లాడిన ఉద్యోగ సంఘాల నేతలు పది నెలల తర్వాత రేవంత్ రెడ్డి తో భేటీ అయ్యామని చెప్పారు. దీపావళి తర్వాత ప్రభుత్వశాఖల వారీగా కేబినెట్ సబ్ కమిటీ సమావేశమవుతుందని సీఎం హామీ ఇచ్చినట్లు వివరించారు. అలాగే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సమస్యలను ఒకదాని తర్వాత మరొకటి పరిష్కరించుకుంటూ వస్తున్నట్లు సీఎం తమతో చెప్పినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తుందనే నమ్మకం తమకు ఉందన్నారు.

Printed and Published Mallika. On behalf of Sri Krishna Vande Jagadgurum Publications, Published at Banjara Hills Road , Erramazill 6-3-562-14, Hyderabad - Telangana 500082.
Printing at Colour Graphics, 2-6-652/12, Amberpet Musarambagh Road ,Hyderabad, 500013 Telangana. Editor Sramik (Responsible for selection of News under the PRB act )
Reg no APTEL / 2012/46581, Phone Number 9849290606, Email ID : janapadham0606@gmail.com